teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 57 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 1 ఆగస్టు 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## హైకోర్టు న్యాయమూర్తులుగా నలుగురు ప్రమాణ స్వీకారం

ప్రమాణం చేయించిన హైకోర్టు చీఫ్ జస్టిస్



# ప్రైవేట్ స్కూల్.. ఫీజుల దోపిడీ


## నర్సరీ విద్యకు 2,51,000 రూపాయలు..!

వివాదాస్పదమైన ఫీజుల వసూలు

అడ్డగోలుగా ఫీజుల వసూలుకు ఉదాహరణ ఈ ఘటన

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫీజ్ వివరాల ఫోటో

విద్య చాలా ఖరీదైపోయిందంటూ.. నేటిజన్ల కామెంట్స్



**New Admissions**
**(Academic Year 2025-2026)**

CLASS: NURSERY

| Fee Heads | Reg. / Admn. I Instl | June II Instl | Sept III Instl | Dec IV Instl | Yearly Total |
|---|---|---|---|---|---|
| Tuition Fee | 47750.00 | 47750.00 | 47750.00 | 47750.00 | 191000.00 |
| Admission Fee | 5000.00 | - | - | - | 5000.00 |
| Initiation Fee | 11250.00 | 11250.00 | 11250.00 | 11250.00 | 45000.00 |
| Caution Deposit (Refundable) | 10000.00 | - | - | - | 10000.00 |
| Total: Rs. | 74000.00 | 59000.00 | 59000.00 | 59000.00 | 251000.00 |

CLASS: PPI & PPII

| Fee Heads | Reg. / Admn. I Instl | June II Instl | Sept III Instl | Dec IV Instl | Yearly Total |
|---|---|---|---|---|---|
| Tuition Fee | 53100.00 | 53100.00 | 53100.00 | 53100.00 | 212400.00 |
| Admission Fee | 5000.00 | - | - | - | 5000.00 |
| Initiation Fee | 11250.00 | 11250.00 | 11250.00 | 11250.00 | 45000.00 |
| Caution Deposit (Refundable) | 10000.00 | - | - | - | 10000.00 |
| Total: Rs. | 79350.00 | 64350.00 | 64350.00 | 64350.00 | 272400.00 |


CLASS: I & II

| Fee Heads | Reg. / Admn. I Instl | June II Instl | Sept III Instl | Dec IV Instl | Yearly Total |
|---|---|---|---|---|---|
| Tuition Fee | 57865.00 | 57865.00 | 57865.00 | 57865.00 | 231460.00 |
| Admission Fee | 5000.00 | - | - | - | 5000.00 |
| Initiation Fee | 11250.00 | 11250.00 | 11250.00 | 11250.00 | 45000.00 |
| Caution Deposit (Refundable) | 10000.00 | - | - | - | 10000.00 |
| Total: Rs. | 84115.00 | 69115.00 | 69115.00 | 69115.00 | 291460.00 |

CLASS: III to V

| Fee Heads | Reg. / Admn. I Instl | June II Instl | Sept III Instl | Dec IV Instl | Yearly Total |
|---|---|---|---|---|---|
| Tuition Fee | 65590.00 | 65590.00 | 65590.00 | 65580.00 | 262350.00 |
| Admission Fee | 5000.00 | - | - | - | 5000.00 |
| Initiation Fee | 11250.00 | 11250.00 | 11250.00 | 11250.00 | 45000.00 |
| Caution Deposit (Refundable) | 10000.00 | - | - | - | 10000.00 |
| Total: Rs. | 91840.00 | 76840.00 | 76840.00 | 76830.00 | 322350.00 |

ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల దోపిడీ.. లక్షల రూపాయల్లో అడ్డగోలుగా ఫీజులను వసూలు చేస్తోన్నారనడానికి తాజా ఉదాహరణ ఈ ఘటన. మన హైదరాబాద్ లోనే చోటు చేసుకుంది. ఓ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం.. నర్సరీకి లక్షల రూపాయల్లో ఫీజులు వసూలు చేయడం వివాదాస్పదమైంది.






## టీచర్ల ప్రమోషన్లకు షెడ్యూల్ విడుదల

**ఆగస్టు 2 నుంచి ప్రమోషన్ల ప్రక్రియ ప్రారంభం**

**ఆగస్టు 11 వరకు దీనిని పూర్తి చేయాలని నిర్ణయం**

**మొత్తం 10 రోజుల్లో టీచర్ల ప్రమోషన్స్ పూర్తి**

తెలంగాణ బ్యూరో, జూలై 31 (తీన్మార్ న్యూస్): టీచర్లకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. టీచర్ల ప్రమోషన్లకు సంబంధించిన షెడ్యూల్‌ను విద్యాశాఖ విడుదల చేసింది. ఆగస్టు 2 నుంచి ప్రమోషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆగస్టు 11 వరకు దీనిని పూర్తి చేయాలని

మిగతా 2 లో




### అసలు కాళేశ్వరం కట్టేముందు

## అనుమతులు తీసుకోలేదు

ప్రాజెక్టుపై ఎన్నడూ అభ్యంతరం చెప్పలేదు

రాజకీయ లబ్ధి కోసమే నీటి వివాదాలకు తెర

కాళేశ్వరం ప్రాజెక్టుపై నారా లోకేష్ సంచలన వ్యాఖ్యలు

02



## సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట

రెండు కేసులను కొట్టివేసిన ప్రజాప్రతినిధుల కోర్టు

.. వివరాలు 2లో



## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విషయంలో.. సుప్రీం కోర్ట్ తీర్పు

ఎక్స్ వేదికగా రియాక్ట్ అయిన కేటీఆర్

.. వివరాలు 2లో




## మీరు బోధించే వాటిని మీరు ఆచరించరా..?

మీ తండ్రి ప్రవేశపెట్టిన చట్టం ప్రకారం చర్యలు కోరుతారా..?

రాహుల్ గాంధీకి హరీశ్‌రావు సూటిగా ప్రశ్న

.. వివరాలు 2లో



## సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్

రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ

.. వివరాలు 2లో

## భూముల ఆక్రమణల తొలగింపుకు కఠిన చర్యలు

ఆక్రమణకు గురైన భూములను స్వాధీనం చేసుకోవాలి

మళ్లీ ఆక్రమణలు జరగకుండా కంచెలు వేయాలి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు





## దేవాదాయ శాఖలో విప్లవాత్మక నిర్ణయం

ఇక నుంచి అందుబాటులోకి E-ఫైల్స్ వ్యవస్థ

మొదట ప్రధాన కార్యాలయంలో..

త్వరలో జిల్లా కార్యాలయాల్లో

02

## ఫిరాయింపులపై సుప్రీంకోర్టు కీలక తీర్పు



సుప్రీంకోర్టు తీర్పుపై స్పందించిన కడియం శ్రీహరి

న్యాయస్థానమే వేటు వేయాలన్న విజ్ఞప్తి తిరస్కరణ

తీర్పును స్వాగతిస్తున్నాం.. కడియం శ్రీహరి

తెలంగాణ బ్యూరో, జూలై 31 (తీన్మార్ న్యూస్): దేశం మంతా ఉత్కంఠతతో ఎదురుచూస్తున్న పార్టీ ఫిరాయింపుల కేసులో తీర్పు వెలువడింది. తెలంగాణలో

మిగతా 2 లో




## ఇంటర్ ప్రవేశాల గడువు మరొకసారి పొడగింపు

ఆగస్టు 20 వరకు పెంచినట్లు బోర్డు తాజాగా ప్రకటన

## ప్రారంభమైన జనహిత పాదయాత్ర, శ్రమదానం

**తొలిరోజు అట్టహాసంగా పాదయాత్ర**


వికారాబాద్, జులై 31 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జనహిత పాదయాత్ర, శ్రమదానం గురువారం సాయంత్రం ప్రారంభం అయింది. వికారాబాద్ జిల్లాలోని పరిగి నియోజకవర్గంలో ప్రారంభం అయిన జనహిత పాదయాత్ర తొలిరోజు అట్టహాసంగా సాగింది. ఈ పాదయాత్రలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు



## తుది నివేదికను అందజేసిన కాళేశ్వరం కమిషన్

రాహుల్ బొజ్జాకు రెండు సీల్డ్ కవర్లలో నివేదిక హ్యాండోవర్

సీఎస్ రామకృష్ణారావు వద్దకు చేరనున్న రిపోర్ట్



# భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వో, ఆర్డీవో, తహసీల్దార్లతో సమీక్ష**



హనుమకొండ జిల్లా, జూలై 31 (తీన్మార్ న్యూస్): భూ భారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని, ఆన్లైన్ చేసిన వెంటనే దరఖాస్తుదారులకు నోటీసులు జారీ అనంతరం విచారణ చేసి వాటి పరిష్కారానికి తహసీల్దార్లు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ, నోటీసులు జారీ, వాటి పరిష్కారానికి చర్యల పై అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వోలతో కలిసి ఆర్డీవో, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు పూర్తి చేసిన భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ, ఇంకా ఎన్ని చేయాల్సి ఉన్నది, ఆన్లైన్ చేసిన దరఖాస్తులలో పరిష్కారం ఇప్పటి వరకు ఎన్నెన్ని పరిష్కరిస్తారని తహసీల్దార్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తహసీల్దార్ కార్యాలయాలలో అదనపు సిబ్బందిని కేటాయించడం జరిగిందని, కాబట్టి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని తహసీల్దార్లకు సూచించారు. అవసరమైన చోట్లా ఇంకా అదనపు సిబ్బందిని తహసీల్దార్ కార్యాలయాలకు కేటాయించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా గౌరవెల్లి ప్రాజెక్ట్ కు భూసేకరణ, పరిహారం చెల్లింపు గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డీఆర్వో వై. వి. గణేష్, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు

## ఆగస్టు 1 నుండి 7 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు

హనుమకొండ జిల్లా, జూలై 31 (తీన్మార్ న్యూస్): ప్రపంచ తల్లిపాలు వారోత్సవాన్ని ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సంవత్సరం థీమ్ "తల్లిపాలకు ప్రాధాన్యత ఇవ్వండి: స్థిరమైన మద్దతు వ్యవస్థలను నిర్మించండి" గా నిర్ణయించారు. ఈ వారోత్సవం ద్వారా తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజలకు, పాలసీ నిర్ణేతలకు అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం. తల్లిపాల ప్రారంభంలో ఆలస్యం, ఉద్యోగ సమయంలో తల్లులకు మద్దతు లోపాలు వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని తగిన విధాన మార్పులకు దారితీసే విధంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల సందర్శనలతోపాటు తల్లులకు మద్దతు, కౌన్సెలింగ్, తల్లిపాల ప్రాముఖ్యతపై పోస్టర్ల ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. పురుషుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ ఇంటింటి అంగన్వాడీ కౌన్సెలింగ్ పుస్తకాన్ని ఉపయోగించి ప్రతి రోజు హోమ్ విజిట్లు నిర్వహించాలని సూచించినట్లుగా హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా, జులై 31 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి గోవిందరాజన్, నల్లబెల్లి ఎంపిడిఓ నరసింహమూర్తి, డిఆర్డీఏ అకౌంట్ అధికారి పరమాత్ పదవీ విరమణ సందర్భంగా గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవి విరమణ పొందుతున్న అధికారులు జిల్లాలో, మండలంలో ప్రధాన శాఖలను నిర్వర్తిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులోకి ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. వారు విధుల పట్ల నిబద్ధతో పనిచేశారని, తోటి అధికారులు, సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించాలని అన్నారు. పదవి విరమణ పొందుతున్న అధికారులతో కలిసి గత సంవత్సర కాలంలో జిల్లాలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ విమానాశ్రయం, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా పథకాలు సమర్ధవంతంగా అమలు చేయడం జరుగుతోందని కలెక్టర్ గుర్తు చేశారు. వారి సేవలను అధికారులు స్ఫూర్తిగా పదవీ విరమణ ముగింపు కాదని, కొత్త ఆరంభమని, వారు తమ అభిరుచులను కొనసాగించేందుకు ఇదొక అవకాశం అని కలెక్టర్ ఉద్ఘాటించారు. వారి సేవల్లో పొందిన అపార అనుభవం మరియు జ్ఞానాన్ని సమాజ సేవా కు వినియోగించాలని అన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న ముగ్గురు అధికారులను కలెక్టర్, అధికారులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి మొమెంటోలను అందజేశారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శేష జీవితం ప్రశాంతంగా గడపాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, జూలై 31 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ చెందడం సహజమని, జీవితం ఎన్నో ఒడిదొడుకులతో ఆటు పోట్లను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తామని, పదవి విరమణ అనంతరమైనా శేష జీవితం ప్రశాంతంగా గడపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయం లో జిల్లా సహకార శాఖ అధికారిగా సేవలందించిన రాజేందర్ రెడ్డి దంపతులను పదవి విరమణ సందర్భంగా కలెక్టర్ శాలువ కప్పి సన్మానించారు. తోటి ఉద్యోగులు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ శాఖ కు వన్నె తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ములుకనూరు సహకార సంఘం సేవలు భేష్

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ములుకనూరు పాల డెయిరీ, సహకార బ్యాంకును సందర్శించిన జిల్లా కలెక్టర్**



హనుమకొండ జిల్లా, జూలై 31 (తీన్మార్ న్యూస్): ములుకనూరు మహిళా సహకార సంఘం ద్వారా నిర్వహిస్తున్న పాల డెయిరీ నిర్వహణ, అదేవిధంగా ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం అందిస్తున్న సేవలు బాగున్నాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని ములుకనూరు మహిళా సహకార పాల సంఘం (డెయిరీ), ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘంను హనుమకొండ జిల్లా కలెక్టర్ సందర్శించారు. పాల డియిరీ ని సందర్శించిన కలెక్టర్ మహిళా సహకార సంఘం ఆధ్వర్యంలో డెయిరీ ఎప్పుడు ప్రారంభించారు, ఎంత పెట్టుబడి, ఎలాంటి వనరులతో ప్రారంభించారు, గ్రామాలలో పాల సేకరణ ఎలా చేస్తారని, సేకరించిన పాల క్వాలిటీని ఎలా పరీక్షిస్తారని, రవాణా సదుపాయాలు, ప్రాసెసింగ్ ఏ విధంగా చేస్తుంటారని, రోజువారీగా ఎన్ని వేల లీటర్ల పాల సేకరణ జరుగుతుందని, మహిళా సంఘాల ప్రతినిధులకు ఎంత ప్రయోజనం కలుగుతుందని, ఏయే ప్రోడక్టకు లాభాలు వస్తుంటాయని డెయిరీ జీఎం భాస్కర్ రెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డెయిరీ నిర్వహణకు సంబంధించిన అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ వీక్షించారు. డెయిరీలో గ్రామాల వారీగా సేకరించిన పాలను ఏ విధంగా పాశ్చరైజేషన్, శీతలీకరణ, పాల ప్యాకెట్ల తయారీ భాగాలు, రవాణా వాహనాలను కలెక్టర్ పరిశీలించి వాటిని గురించిన వివరాలను జిఎం భాస్కర్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం భీమదేవరపల్లి గ్రామంలో పాల సేకరణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ కేంద్రం ద్వారా రోజుకు ఎన్ని లీటర్ల పాల సేకరణ జరుగుతుంది, పాల నాణ్యతను పరీక్షించే విధానం, పాడి రైతులకు బిల్లుల చెల్లింపు గురించిన వివరాలను పాల సేకరణ కేంద్రం నిర్వహిస్తున్న మహిళలను కలెక్టర్ మాట్లాడి వాటి వివరాలను తెలుసుకున్నారు. అదేవిధంగా ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం ను సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడారు. ఈ బ్యాంకు ద్వారా ఎన్ని రకాల లోన్లు ఇస్తున్నారని, లోన్ రికవరీ ఎలా చేస్తుంటారని, సేవింగ్స్ చేస్తున్న ఖాతాదారులకు ఎలాంటి సౌకర్యాలు అందిస్తున్నారని కలెక్టర్ అడగగా జీఎం రామ్ రెడ్డి, సీనియర్ మేనేజర్ వెంకటేశ్వరరావు వాటి వివరాలను తెలియజేశారు. సహకార రంగంలో దశాబ్దాలుగా మహిళా డెయిరీ, సహకార గ్రామీణ పరపతి సంఘం విజయవంతంగా సాగుతుండడం పట్ల కలెక్టర్ సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ స్ఫూర్తితోనే పరకాల మహిళా డెయిరీ చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మహిళా డెయిరీని సందర్శించారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, మహిళా సహకార సంఘం డైరెక్టర్లు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# కిషోర రక్ష ఆరోగ్య కార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## వసతి గృహాల పిల్లల ఆరోగ్య పరిరక్షణ ఎంతో అవసరం




వరంగల్ జిల్లా, జూలై 31 (తీన్మార్ న్యూస్(: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం దుగ్గొండి మండలం కేజీబీవీ

హైస్కూల్లో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిషోర్ రక్ష హెల్త్ క్యాంపును ను జిల్లా కలెక్టర్ ప్రారంభించి ప్రతి విద్యార్థికి కిషోర్ ఆరోగ్య రక్ష కార్డులు అందజేసి వాటిలో ఆ విద్యార్థి ఆరోగ్యం వివరాల నమోదును దగ్గరుండి నమోదు చేయించారు. ఈ హెల్త్ క్యాంప్ లో బ్లడ్ గ్రూప్, షుగర్ థైరాయిడ్, కళ్ళ పరీక్షలు, ఎనిమియా, హిమోగ్లోబిన్ వంటి పరీక్షలను నిర్వహించి హెల్త్ కార్డులో ఒక్కొక్క విద్యార్థికి ఒక్కొక్క కార్డు లో వివరాలు నమోదు చేసి ఈ క్యాంపు లను తరచుగా నిర్వహించడం జరుగుతుందని, పిల్లల ఆరోగ్య పరిస్థితులను బట్టి వారికి మందులు మరియు ఆహార అందించుటకు టీచర్లు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. కిషోర్ రక్ష ఆరోగ్య కార్డులను మొట్టమొదటగా దుగ్గొండి కేజీవీబీలో ప్రారంభించి విడతలవారీగా ప్రభుత్వ వసతి గృహాలు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో విడతల వారీగా ప్రారంభించుటకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని, ఈ కిశోర రక్ష కార్డు వలన విద్యార్థులు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణ కూడా విద్యాలయాల్లో లభిస్తుంది అనే నమ్మకాన్ని పిల్లల తల్లిదండ్రులకు అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు రేపటి భవిష్యత్తు పునాదులు వారి ఆరోగ్య భవిష్యత్తు మీద రాష్ట్ర అభివృద్ధి ఆధారపడుతుందని కిషోర రక్ష ఆరోగ్య కార్డులు విన్నూతన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. కిషోర్ రక్ష ఆరోగ్య కార్డును ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కేజీబీలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును కలెక్టర్ పరిశీలించారు. కుళ్ళిపోయిన కూరగాయలను చూసి జిల్లా కలెక్టర్ వంట మనుషులపై ఆగ్రహం వ్యక్తం చేసి వారిని మార్చాల్సిందిగా హెడ్మాస్టర్ కు సూచించారు. స్టోర్, కిచెన్ రూమ్ ను పరిశీలించి శుభ్రంగా ఉండేలా తరచూ క్లీన్ చేయాలని ఈగలు దోమలు రాకుండా పెనాయిల్ వేసి శుభ్రం చేయాలని, వర్షాకాలం శుభ్రత పాటించాలని లేదంటే పిల్లలకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. పిల్లలతో కలిసి భోజనం చేసి పిల్లలకు ఎక్కువ ఉప్పు, కారం పులుపు తగ్గించాలని సూచించారు. కస్తూరిబా స్కూల్లో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించి అందులో స్లీపింగ్ బెడ్స్ గురించి ఇద్దరు విద్యార్థులు కంప్లైంట్ బాక్స్ లో వేయడం జరిగిందని అందుకు తగిన ఏర్పాట్లు చేయుటకు ప్రయత్నం చేస్తానని జిల్లా కలెక్టర్ అన్నారు. అనంతరం కస్తూరిబా స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిందిగా సూచిస్తూ జిల్లా కలెక్టర్, జడ్పీ సీఈవోలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, తాసిల్దార్ రాజేశ్వర్ రావు , కేజీబీవీ హై స్కూల్ హెడ్మాస్టర్ మంజుల ఎంపీడీవో అరుంధతి , డాక్టర్స్, నర్సులు, ఏఎన్ఎమ్స్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరగాలి

**కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 31 (తీన్మార్ న్యూస్): లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయనఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఔషధ నిల్వలు, శుభ్రత, రోగులకు అందిస్తున్న సేవల నాణ్యతను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్నటువంటి ఆపరేషన్ గది మరియు లేబర్ రూమును కలెక్టర్ పరిశీలించి ఆపరేషన్ గదిలో మందులు నిల్వ ఉండటాన్ని గమనించి ఇక్కడ ఎందుకు నిల్వ చేశారు, ఆపరేషన్ థియేటర్ ఉపయోగిస్తున్నారా లేదా అని వైద్యులను ప్రశ్నించారు. వైద్యులు మూడు నెలలకు సంబంధించి మందులను ముందుగా నిల్వ చేసినట్లు తగిన ప్రదేశం లేక ఇక్కడ నిల్వ చేసినట్లు వివరించారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్ సిబ్బందిని అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రజల్లో ప్రభుత్వ వైద్య వ్యవస్థపై నమ్మకం పెరగాలి అని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రాలు గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలందించాలంటే వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తమ విధుల్లో నిబద్ధతతో, సమయపాలన పాటిస్తూ సేవలందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో రోగుల కోసం అవసరమైన రక్తపరీక్షలు, సీజనల్ వ్యాధుల నివారణకు మందుల సరఫరా, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో దోమల వల్ల వ్యాపించే వ్యాధులు ఎక్కువగా ఉన్నందున తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజల ఆరోగ్యం సంరక్షణలో ఆరోగ్య కేంద్రాల పాత్ర కీలకమని అన్నారు. ఆసుపత్రి రికార్డుల నిర్వహణ, వైద్య సేవల నాణ్యత పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులకు సిబ్బందికి సూచించారు. ఆస్పత్రి ఆవరణలో నాటిన మునగ, కరివేపాకు మరియు ఉసిరి చెట్లను కలెక్టర్ పరిశీలించి ఇంకా మిగతా ఖాళీ ప్రదేశంలో కూడా ఈ మొక్కలను నాటాలని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల రుణ మాఫీకి ప్రతిపాదనలు





జనగామ జిల్లా, జూలై 31 (తీన్మార్ న్యూస్): జిల్లా లోని చేనేత కార్మికులు 2017 ఏప్రిల్ 1 నుండి మార్చ్ 31, 2024 మధ్య కాలంలో తీసుకున్న చేనేత రుణాల మాఫీ కొరకు జిల్లా కమిటీ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లా స్థాయి చేనేత కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. 2017 ఏప్రిల్ నుండి మార్చ్ 2024 మధ్య కాలంలో చేనేత రుణాలు తీసుకున్న 442 కార్మికులకు సంబంధించిన రుణాలు రూ. 3,71,35,208 లను మాఫీ చేసేందుకు కమిటీ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. అదే విధంగా ఇదే కాలంలో చేనేత రుణాలు పొంది మొత్తం రుణం తిరిగి చెల్లించిన 237 మంది కార్మికులను సైతం రూ. 1,31,40,000 లు రుణ మాఫీ చేసి కార్మికుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించారు. ఈ సమావేశంలో జనగామ జిల్లా కలెక్టర్ శ్రీ రిజ్వాన్ బాషా షేక్, చేనేత మరియు జౌళి శాఖ ఆర్ డి డి శ్రీమతి పద్మ, సహాయ సంచాలకులు శ్రీమతి చౌడేశ్వరి, %జజూా ణజజదీ% వజీర్ సుల్తాన్, లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్, జీఎం ఇండస్ట్రీస్ శివ కృష్ణ ఠాకూర్ పాల్గొన్నారు.

# మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ తల్లి దశ దిన కర్మకు హాజరైన బడే నాగజ్యోతి



తాడ్వాయి, జూలై 31 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామానికి చెందిన మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్ తల్లీ అర్రెం ఎల్లమ్మ అనారోగ్యం తో ఇటీవలే మరణించగా వారి దశ దిన కర్మకు హాజరు అయి వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి, ఈ కార్యక్రమంలో తాడ్వాయి మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, ఇరుప విజయ, మాజీ సర్పంచ్ జాజ చంద్ర, మండల ప్రధాన కార్యదర్శి పోగు నగేష్, ఉకే మోహన్ రావు, చీడెం బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# డెంటల్ హాస్పటల్ ప్రారంభోత్సవంలో బడే నాగజ్యోతి



ములుగు, జూలై 31 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలో డాక్టర్ మౌనిక డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి అన్ని రకాల వైద్య సేవలు అందించడానికి యువ డాక్టర్ లు ప్రయత్నాలు చేయడం సంతోషకరం మనం పుట్టిన చోట మన ప్రాంత ప్రజలకు మంచి వైద్యం అందించే లాగా చూడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసిల జిల్లా ఫోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, వేల్పుల సత్యం, గండి కుమార్, గరిగే రఘు, బైకాని సాగర్, ఉయ్యాల భద్రయ్య, మాదం సాగర్, దూడబోయిన శ్రీనివాస్, మహేందర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

### వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
### ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి ముఖ్యుడే
### మానవతా దృక్పథంతో పనిచేయాలి
### రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)



ములుగు జిల్లా, జూలై 31 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క వైద్యాధికాలకు సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి సీజనల్ వ్యాధుల పై వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రివెన్షన్ బెటర్ దెన్ క్యూర్ అనే నినాదానికి బద్ధులై పనిచేయాలని, వైద్యుడుగా కనిపించే దేవుళ్ళని వైద్య శాఖకు తెలుపుతూ, వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ అతి సార టైఫాడ్లపై చికిత్స తో పాటు గ్రామాలలో గ్రామ పెద్దలు యువకుల సమూహంతో అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని, అప్పుడే ప్రజలు వ్యాధి నియంత్రణ పట్ల చైతన్యవంతులు అవుతారని తెలిపారు. దట్టమైన అడవి ప్రాంతాలు, రోడ్డు సౌకర్యం లేని గ్రామాలలో ఉదయాన్నే గ్రామాలకు వైద్య సిబ్బంది చేరి ఇంటింటి సర్వే చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సను అందించి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని వైద్య సిబ్బందిని సూచించారు. గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వారికి పరీక్షలు, మందులు సకాలంలో అందించాలని అన్నారు. రాబోయే రెండు నెలలు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి ముఖ్యుడే అని, మానవతా దృక్పథంతో పనిచేయాలని, రోగుల పట్ల ప్రేమ వాత్సల్యంతో వైద్యం అందిస్తే ప్రజలలో వైద్యుల పేర్లు చిరకాల నిలుస్తుందని, వైద్య సిబ్బంది సమయాన్ని పాటించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలను అందించాలని జనరల్ హాస్పిటల్ ములుగు అధికారులను సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం లో వచ్చే వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఆరోగ్య కేంద్రానికి ముందస్తుగానే నిధులను మంజూరు చేశామని గత సంవత్సర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగానే వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై పటిష్టమైన ప్రణాళికలను తయారుచేసుకొని చివరి సర్వే, ఆంటీ లార్వా చర్యలను, నిర్వహిస్తున్నామని హైరిస్కు గ్రామాలను ముందస్తుగానే గుర్తించి ఆ గ్రామాలలో దోమల నియంత్రణకై యాంటీ లార్వా స్ప్రే మరియు ఫాగింగ్ లాంటి చర్యలు తీసుకున్నామని దానితోపాటు ప్రతి గ్రామం లో ఇప్పటి వరకే రెండు పర్యాయాలు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించామని ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ఆశ్రమ స్కూల్లో కూడా వైద్య శిబిరాలను నిర్వహించి విద్యార్థులకు వైద్య చికిత్సలను అందించటంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహార ప్రాముఖ్యత మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ములుగు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ స్వర్ణ కుమారి, ఏటూరునాగారం డి సి హెచ్ డాక్టర్ జగదీష్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విపిన్ కుమార్, డాక్టర్ క్రాంతి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ రణధీర్, డాక్టర్ పవన్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు జనరల్ హాస్పిటల్ వివిధ విభాగాల అధికారులు మెడికల్ కాలేజ్ వివిధ విభాగాల ప్రొఫెసర్, డెమో సంపత్, ఆర్ బి ఎస్ కే టీం వైద్యాధికారులు ఎం సి హెచ్ టీం వైద్యాధికారులు, మిడ్ లేవల్ హెల్త్ ప్రొవైడర్స్ పాల్గొన్నారు.

# ఆర్టీఐ సమాచారం అందించేందుకు అవగాహన పొందాలి





జనగామ జిల్లా, జూలై 31 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం బోర్డ్ లు ఏర్పాటు చేయాలి. రిజిస్టర్ పోస్ట్ ద్వారానే ఆర్.టి.ఐ.దరఖాస్తుకు సమాచారం అందించాలి. గురువారం RTI దరఖాస్తు కు ఇవ్వవలసిన సమాచారం పై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా భూగర్భ జల శాఖ పర్యవేక్షకులు ధరం సింగ్ శిక్షణ ఇవ్వగా జిల్లా లోని అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి సమాచార హక్కు చట్టం-2005 పై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ సమావేశానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని మాట్లాడుతూ ఆర్.టి.ఐ.దరఖాస్తు ఇన్వర్డ్ రిజిస్టర్ లో నమోదు చేయనవసరం లేదని పి.ఐ.ఓ.నేరుగా స్వీకరించ వచ్చునన్నారు. అధికారి దృష్టికి తదనంతరం తీసుకుపోవచ్చునని, కాలయాపన చేయరాదన్నారు. 30 రోజులలో సమాచారాన్ని రాత పూర్వకంగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వ నుండి వేతనం పొందుతున్న ప్రతి ఒక్కరూ ఆర్.టి.ఐ. పరిధిలోకి వస్తారని తెలిపారు. ప్రతి 3 నెలలకు ఒకసారి నివేదికలు ఇవ్వవలసి ఉంటుందన్నారు. వ్యక్తిగత సమాచారం కోరినా ఇవ్వరాదన్నారు. ఎంక్వైరీ లో ఉన్న వారి సమాచారం ఇవ్వరాదని, విచారణ పూర్తి అయిన తర్వాత నే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ శిక్షణ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని కలెక్టర్ కార్యాలయ ఏవో శ్రీకాంత్, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ప్రజల ప్రాథమిక హక్కు

### ప్రజలకు జవాబుదారీ తనంగా అధికారులు ఉండాలి
### సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 31 (తీన్మార్ న్యూస్): సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని, ప్రజల హక్కును కాపాడటానికి అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి జవాబు దారితనంగా వారధిలా నిలువాలని సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ప్రధాన కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి, సహ కమిషనర్లు దేశాల భూపాల్ మరియు పి.వి. శ్రీనివాస్ రావు గురువారం జిల్లాకు విచ్చేశారు. జిల్లాకు విచ్చేసిన కమిషనర్లకు ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ పూల మొక్కలు ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం ప్రధాన కమిషనర్ బోరేటి అయోధ్య రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఐ డి ఓ సి కార్యాలయం ప్రాంగణంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కమిషనర్లు మొక్కలు నాటారు. జిల్లాలో సమాచార హక్కు చట్టం కమిషనర్ల పర్యటన నేపథ్యంలో ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో ఆర్.టి.ఐ యాక్ట్ అమలు చేయు విధివిధానాలపై క్షుణ్ణంగా పౌర సమాచార అధికారులకు చట్టనిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి మరియు ఇతర కమిషనర్లు పి.వి శ్రీనివాసరావు, దేశాల భూపాల్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ మరియు వివిధ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయం అని అన్నారు. సమాచార హక్కు చట్టం 136 దేశాల్లో అమలు అవుతుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆర్టిఐ సమర్థవంతంగా అమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, అవినీతి నిర్మూలన లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది అన్నారు. ఈ చట్టంలోని సెక్షన్లు, సబ్ సెక్షన్ లపై పౌర సమాచార అధికారులు చదివి సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న 29 ప్రభుత్వ శాఖల్లో 15 శాఖల్లో ఎటువంటి కేసులు లేకపోవడం హర్షించదగ్గ విషయంగా ఆయన పేర్కొన్నారు. 136 దేశాల్లో ఆర్టిఐ యాక్ట్ అమల్లో ఉందన్నారు. ప్రపంచంలోనే భారతదేశం 8వ స్థానంలో ఉందని, రాబోయే రోజుల్లో మొదటి స్థానానికి రావాలని అదేవిధంగా దేశంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిపే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబు గారితనం ఎంత అవసరమో పారదర్శకత కూడా అంతే అవసరమని ఆర్టిఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించినప్పుడు మాత్రమే జవాబుదారీతనం మరియు పారదర్శకతకు సార్థకత చేకూరుతుందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషనర్ అందుబాటులో ఉంచకపోవడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషనర్ దగ్గర పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఆగస్టు నెలలో పెండింగ్లో ఉన్న కేసులను పూర్తిగా పరిష్కరించి కొత్త దరఖాస్తుల ద్వారా ముందుకు వెళ్ళబోతున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రెండు నెలల్లో 30 శాఖల కేసులు పూర్తిగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజలు సమాచారం కోసం సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం అందజేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద సిటిజన్ షార్ట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సరైన కారణాలు చూపించకుండా ఆర్టిఐ యాక్ట్ ద్వారా చేసుకున్న దరఖాస్తులను తిరస్కరించకూడదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంది కాబట్టి అధికారులందరూ బాధ్యతగా తీసుకొని త్వరితగతిన తగిన సమాచారం ప్రజలకు అందించాలన్నారు. సమాచార హక్కు చట్టం పై పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించే విధంగా రాష్ట్రంలో 11 జిల్లాలు ఎంపిక చేసుకుని చట్టంలోని సెక్షన్ల పై పూర్తి అవగాహన కల్పిస్తున్నామన్నారు. దీని ద్వారా ఆర్టిఐ కేసులను త్వరితగతిన పరిష్కరించవచ్చు అన్నారు. అధికారులందరూ ప్రజలకి తగిన సమాచారం అందించేందుకు ముందుకు రావాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో 17 శాఖల్లో వచ్చే మార్చి లోపు అన్ని కేసులు పరిష్కార మార్గాలు చూపి సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మరుగున పడిన వ్యవస్థను నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకువచ్చి ప్రజలకు ఖచ్చితమైన సమాచారం అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ

జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించే విధంగా సమావేశాలు మరియు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి పరిస్థితుల్లో నైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా పౌర సమాచార అధికారులకు సమాచార హక్కు చట్టంపై ఉన్న సందేహాలను కమిషనర్లు నివృత్తి చేశారు. జిల్లాకు మొదటి సారిగా విచ్చేసిన సమాచార హక్కు కమిషనర్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శాలువా మరియు మెమొంటోతో సత్కరించారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవోలు మధు, దామోదర్, అన్ని శాఖల పౌర సమాచార అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పని ఆదాని ఆదాయ రెట్టింపుకే..?

### లోక్‌సభా పక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు

న్యూ ఢిల్లీ, జులై 31 (తీన్మార్ న్యూస్): భారత ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయాలనే ఆలోచన ప్రధాని నరేంద్ర మోడీలో ఏ కోశాన లేదని కేవలం ఆయన అదానీ సంపదను రెట్టింపు చేసేందుకు మాత్రమే పని చేస్తున్నారని లోక్‌సభా పక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. గురువారం లోక్‌సభకు హాజరైన ఆయన మీడియా మాట్లాడుతూ అమెరికా సుంకాలతో భారత ఆర్థిక వ్యవస్థపై ఊహించని రీతిలో తీవ్ర ప్రభావం పడబోతోందని జోస్యం చెప్పారు. బీజేపీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ పతనావస్థకు చేరి సర్వనాశనం అయిందని ధ్వజమెత్తారు. కేవలం కార్పొరేట్లకు మాత్రమే ఈ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని, అదానీ సంపదను రెట్టింపు చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ పని చేస్తున్నారని మండిపడ్డారు. విదేశాంగ విధానం పూర్తిగా విఫలమయ్యే ప్రమాదం పొంచి ఉందని అన్నారు.



# కార్యకర్తలే నా ప్రాణం

### టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు
### ఘనంగా ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాశ్ జన్మదిన వేడుకలు



కొత్తగూడెం, జూలై 31 (తీన్మార్ న్యూస్): పార్టీ కోసం కష్టపడే, వెన్నంటు ఉండే కార్యకర్తలే తన ప్రాణమని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. గురువారం సుజాతనగర్ లోని వారి స్వగృహంలో కొత్తగూడెం ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాశ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం జయప్రకాశ్ ను శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్బంగా నాగా సీతారాములు మాట్లాడుతు పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు ఏ కష్టం వచ్చినా అర సెకండ్ కూడా ఆలోచించకుండా అన్ని విధాలా అండగా ఉంటానన్న ఆయన పార్టీ కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటా అని హామీ ఇచ్చారు. ఏ కష్టం వచ్చినా తన దృష్టికి తుసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు కరీం పాషా, సుజాతనగర్ ఓబిసి అధ్యక్షులు కసనబోయిన.లక్ష్మణ్, బొబ్బాల. వెంకట్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రెడ్డిబోయిన.వెంకన్న, రవికుమార్, తేజావత్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో బెటాలియన్లో ఘనంగా పదవి విరమణ కార్యక్రమం



మామునూరు, జూలై 31 (తీన్మార్ న్యూస్): మమునూర్ నాలుగు బెటాలియన్ లో 31-07-2025న బెటాలియన్ నందు కె.చంద్రన్న రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఎండి. సలీముద్దీన్, జి. యేసుపాదం, యాకుబ్ రెడ్డి, కె. బాలకాశయ్య ఏఆర్ఎస్ఐలుగా విధులు నిర్వర్తించి నేడు పదవి విరమణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా కమాండెంట్ బి.రామ్ ప్రకాష్ హాజరు అయ్యి పదవి విరమణ పొందుతున్న అధికారులకు శాలువ కప్పి సన్మానించారు. తమ సర్వీస్ లో ఎలాంటి రిమార్క్స్ లేకుండా పదవి విరమణ పొదుతున్నారని మరియు పదవి విరమణ తర్వాత తన కుటుంబంతో సంతోషంగా ఆయురారోగ్యాలతో ఉండాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్స్ కృష్ణప్రసాద్,శ్రీనివాస్ రావు, వీరన్న, రిజర్వు ఇన్స్పెక్టర్స్ విజయ్, కార్తిక్, రాజిరెడ్డి, రవి, పురుషోతం రెడ్డి, వెంకటేశ్వర్లు,కృష్ణ అధికారులు మరియు బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బొజ్జ అంజి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బడే నాగజ్యోతి



ములుగు, జూలై 31 (తీన్మార్ న్యూస్): ములుగు మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన బొజ్జ అంజి (అరుణాకర్) అనారోగ్యంతో పరమాదించారు. ఈ విషయం తెలియగానే వారి స్వగృహనికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి బిక్షపతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, గండి కుమార్, ఉయ్యాల భద్రయ్య, రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, పోరిక విజయ్ రామ్ నాయక్, దూడబోయిన శ్రీనివాస్, ఉయ్యాల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పట్టదారుల వివరాలను ఎంక్వయిరీ చేయాలి

### రెండు రోజుల్లో రిపోర్ట్ అందించాలి
### సిసిఎల్ఎ కమిషనర్ సర్వే సెటిల్మెంట్ కమిషనర్



ములుగు జిల్లా, జూలై 31 (తీన్మార్ న్యూస్): రీ సర్వే చేసిన పట్టాదారుల వివరాలు పహానీలోని వివరాలపై పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలని రాష్ట్ర సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్, సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతులు ఆయా జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి సిసిఎల్ఎ, సర్వే సెటిల్మెంట్ కమిషనర్ లోకేష్ కుమార్, రాష్ట్ర స్థాయిలో పైలట్ ప్రాజెక్ట్ (రీ-సర్వే) లో ఎపికైన ఖమ్మం, సంగారెడ్డి, జగిత్యాల, మహబూబ్ నగర్, ములుగు జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిసిఎల్ఎ, సర్వే సెటిల్మెంట్ కమిషనర్ లోకేష్ కుమార్ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన ఖమ్మం, సంగారెడ్డి, జగిత్యాల, మహబూబ్ నగర్, ములుగు జిల్లా లలోనీ ఒకొక్క గ్రామం వారిగా డ్రోన్ రీ సర్వే వివరాలను, ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. అధికారులకు పలు, సూచనలు సలహాలు అందజేశారు. మిగిలి ఉన్న భూ రీ సర్వే నంబర్లకు సర్వే సిబ్బందికి పంపించి సర్వే పూర్తి చేసి, సర్వే చేసిన పట్టదారుల వివరాలు, పహాని లోని వివరాలు ఎంక్వైరీ చేసి 2 రోజులలో రిపోర్ట్ పంపించాలని కలెక్టర్లను కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ. సర్వే సిబ్బందికి ఫీల్డ్ వెళ్ళి విచారణ జరిపి రిపోర్టు సమర్పించాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా చట్టం ప్రకారం నిబంధనల మేరకు వ్యవహరించాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈ వీడియో సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, వెంకటాపురం తహసిల్దార్ వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై ప్లానింగ్లో కాంగ్రెస్ పార్టీ

**కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో ప్రణాళికలు**

**ఇన్‌చార్జిలుగా ముగ్గురు మంత్రులను నియామకం**



హైదరాబాద్, జులై 31 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై పట్టుదలతో ఉన్న కాంగ్రెస్ ఆ స్థానాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో ఉంది. ఈ మేరకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిలుగా ముగ్గురు మంత్రులను నియమించింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కార్మికశాఖ మంత్రి వివేక్‌లను నియమించింది. వీరితో కలిసి పనిచేయడానికి మరో 19 మంది రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్‌లను నియమించింది. వీరితో పాటుగా హైదరాబాద్ జిల్లాకు చెందిన నాయకులు కూడా జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పనిచేయనున్నారు. మంత్రుల్లో ఒక్కొక్కరికి రెండు డివిజన్‌ల చొప్పున కేటాయించారు. వారికి ఆరుగురు చొప్పున రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్‌లను మంత్రులతో కలిసి పనిచేయడానికి నియమించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యాక మిగిలిన మంత్రుల్లో మరికొందరు ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు పనిచేయనున్నారు. ఇన్‌చార్జిలుగా నియమించిన మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్‌లు అతి త్వరలో నియోజకవర్గంలో పర్యటించనున్నారు. పార్టీ కేడర్‌తో సమావేశాలు ఏర్పాటు చేయనున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే అధికార పార్టీ ద్వారా అభివృద్ధి ఏ విధంగా చేపడుతామో ప్రజలకు వివరించనున్నారు. కాగా ఉపఎన్నిక షెడ్యూల్ సెప్టెంబర్‌లో రావొచ్చని నేతలు విశ్లేషిస్తున్నారు.

**మంత్రులకు కేటాయించిన డివిజన్లు ఇవే**

తుమ్మల – వెంగల్‌రావు నగర్, సోమాజిగూడ

పొన్నం – ఎర్రగడ్డ, యూసఫ్‌గూడ

వివేక్ – బోరబండ, షేక్‌పేట్

మంత్రి తుమ్మలతో కలిసి పనిచేసే కార్పొరేషన్ చైర్మన్‌లు

1.రాయల నాగేశ్వరరావు, 2.ఒబేదుల్లా కొత్వాల్, 3.ఇరవర్తి అనిల్, 4.జంగ రాఘవరెడ్డి, 5.ప్రొఫెసర్ రియాజ్, 6.ఎన్.ప్రీతం

మంత్రి పొన్నంతో కలిసి పని చేసే కార్పొరేషన్ చైర్మన్‌లు

1.గుత్తా అమిత్‌రెడ్డి, 2.ఇనుగాల వెంకటరామిరెడ్డి, 3.శివసేనారెడ్డి, 4.బెల్లయ్య నాయక్, 5.తహర్బిన్ అహ్మద్, 6.లక్ష్మణ్ యాదవ్

మంత్రి వివేక్‌తో కలిసి పనిచేసే కార్పొరేషన్ చైర్మన్‌లు

1.కేస వేణు, 2.పటేల్ రమేశ్‌రెడ్డి, 3.మల్‌రెడ్డి రామిరెడ్డి, 4.ముువ్వ విజయ్ కుమార్, 5.మనలా మోహన్‌రెడ్డి, 6.బండ్రు శోభారాణి, 7.సయ్యద్ అజ్మతుల్లా ఉసైని

# విద్యాశాఖకి మంత్రినీ నియమించాలనీ సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

**విద్యార్థులకు అన్యాయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి**

**ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్**




హనుమకొండ కేయు, జూలై 31 (తీన్మార్ న్యూస్): తెలంగాణా రాష్ట్రములో విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఫలం అయ్యారని ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు గురువారం రోజున కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ ముందు ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సీఎం దిష్టి బొమ్మనీ దహనం చేయడానికి వెళ్తున్న ఏభిఎస్ఎఫ్ నాయకులను కెయూ సీఐ రవికుమార్ అడ్డుకోవడం జరిగింది జరిగింది అనంతరం ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ రాష్ట్రములో విద్యార్థి మరియు విద్యార్థి తల్లిదండ్రుల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడంతో వచ్చాక రాష్ట్రానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి పూర్తిగా విద్యార్థుల అన్యాయం చేయడం జరుగుతుందనీ మంద నరేష్ ఆవేదన వ్యక్తం ఇప్పటి వరకు రాష్ట్రంలో విద్యాశాఖకి మంత్రినీ కేటాయించకపోవడం చాలా బాధాకరమని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖలకి మంత్రిలను నియమించుకొని కేవలం ఒక్క విద్యాశాఖకి మాత్రమే మంత్రినీ నియామంచకపోవడంతో సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులపక్షాన లేదని తేలిపోయిందనీ మంద నరేష్ అన్నారు ప్రభుత్వం నుండి విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్స్ నీ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థులు చదువులు పూర్తి చేసుకొని పై చదువులకు వెళ్లాలంటే ప్రైవేట్ యాజమాన్యాలు ప్రభుత్వం ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయలేదు కాబట్టి విద్యార్థులే ఫీజులు కట్టాలని ప్రైవేట్ యాజమాన్యలు విద్యార్థుల ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు విద్యార్థుల ఫీజులు కట్టలేక మధ్యలోనే చదువులు ఆపేయడం జరుగుతుందనీ మంద నరేష్ అన్నారు అదేవిదంగా గురకులాలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోవడంతో విద్యార్థులకు ఫుడ్ పాయిజాన్ అవ్వడంతో కొంతమంది విద్యార్థులు సైతం ప్రాణాలను కోల్పోతున్న కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాకపోవడం చాలా సిగ్గు చెటని మంద నరేష్ అన్నారు జిల్లాలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థలను బోలోపేతం చేయడంలో ప్రభుత్వం విఫలంఅయ్యింది అదేవిదంగా జిల్లాలో ప్రైవేట్ యాజమాన్యాలు విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రులనుండి అధిక మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తున్న కానీ రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించాకపోవడం చాలా బాధాకరం అని అన్నారు జిల్లాలో ప్రైవేట్ యాజమాన్యాలు పరిమిషన్ ఒక్క దగ్గర తీసుకొని విచ్చలవిడిగా బ్రాంచిలు ఓపెన్ చేసుకొని అధిక ఫీజులను వసూలు చేస్తున్న కానీ విద్యా శాఖ అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరమని తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలనీ రాష్ట్రనికి విద్యాశాఖకి మంత్రినీ నియమించాకపోతే అన్నారు విద్యార్థులను కూడగట్టుకొని జిల్లాలో ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన దీక్ష నీ చేపడుతాం అని మంద నరేష్ హెచ్చరించారు ఈ సమావేశంలో ఏభి ఎస్ ఎఫ్ నాయకులు విజయ్ నందు విష్ణు పీటర్ శ్రీకాంత్ పవన్ అరవింద్ నవీన్ తరుణ్ గణేష్ వంశీ గోవింద్ సమ్మయ్య సూర్య సాయి తదితరులు పాల్గొన్నారు

# వేలాడుతున్న వైర్లు, ప్రమాదంలో విద్యార్థులు

**పర్మినెంట్ ఎలక్ట్రీషన్,వెల్డర్ ని నియమించాలి**

**బోర్లు వేసి నీటి కొరత తీర్చాలి**

**నిర్వాహాకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన గండ్ర దంపతులు**



భూపాలపల్లి, జూలై 31 (తీన్మార్ న్యూస్): ఈ రోజు మొగుళ్ళపల్లి మండలం లోని మహాత్మా జ్యోతి రావు పూలే మరియు కొరికిశాల గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను సందర్శించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మరియు బి ఆర్ ఎస్ పార్ట్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ఈ రోజు మొగుళ్ళపల్లి మండలంలోని మహాత్మా జ్యోతి రావు పూలే స్కూల్ మరియు కొరికిశాల గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను సందర్శించడం జరిగింది. మహాత్మా జ్యోతి రావు పూలే పాఠశాల నందు చిన్న చిన్న నిర్వహణ లోపాలు కనపడ్డాయి. అందులో ముఖ్యంగా నీటి వసతి కావాలి, మిషన్ భగీరథ నీళ్ళు ఎక్కువ సరఫరా చేయాలని గ్రిడ్ %ూవ% గారితో మాట్లాడటం జరిగింది. అదే విధంగా దాదాపు 1000 మంది విద్యార్థులు ఉన్న ఈ స్కూల్ లో కరెంట్ తీగలు వేలాడుతున్నాయి, సరి అయిన స్విచ్ బోర్డ్స్ లేవు, టాప్ లు పోయి నీరు వృధాగా పోతుంది. ఈ స్కూల్లో పర్మినెంట్ గా ఒక్క ఎలక్ట్రీషియన్, వెల్డర్ లను నియమించాలి. అదే విదంగా నీటి సమస్య తీర్చడం కొరకు బోర్లు వేయాల్సిన అవసరం ఉంది, కరెంట్ తరచు పోతున్న కారణంగా సోలార్ లైట్స్ మరియు సోలార్ వాటర్ హీటర్స్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ని కోరారు. అనంతరం కొరికిశాలలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో డైట్ మెనూ ఉంధి, కానీ మెనూ ప్రకారం భోజనం తయారు చేయడం లేదని మండిపడ్డారు. జిల్లా కలెకర్ట్ ఈ సమస్యల త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం గండ్ర జ్యోతి బాలికలకు అత్యవసరమయిన నాప్కిన్ స్టాండ్ అందచేశారు.





# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లాలి

**జిల్లా పౌర సంబంధాల అధికారి పి.రాజేంద్రప్రసాద్**




మహబూబాబాద్ జిల్లా, జూలై 31 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లాలని డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం కలెక్టరేట్ డిపిఆర్ఓ కార్యాలయంలో సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సత్యనారాయణ, టీం లీడర్లు కొమీరే వెంకన్న, గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్ గౌడ్, లతో కలిసి డిపిఆర్ఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున వాటిని క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లే గురుత్వరబాధ్యత ప్రభుత్వ సాంస్కృతిక సారథి సభ్యులపై ఉందని ఆయన అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం, రైతుబంధు, రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహ జ్యోతి,500 కే గ్యాస్ పంపిణీ, సన్న బియ్యం,రేషన్ కార్డుల, పంపిణీ, ఇందిరా జల గిరి వికాసం, స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ, మహిళలకు పెట్రోల్ పంపులు నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, తదితర 6 గ్యారంటీల పథకాలు ద్వారా ప్రజలు ఎంతో ఉపయోగపడటం జరుగుతుందని ఆయన అన్నారు, క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. వినూత్న రీతుల్లో పాటలు, పల్లె సుద్దులు, వీధి నాటకాలు తదితర రూపాల్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని, ఆయన అన్నారు. జిల్లాలో జరిగే జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ప్రత్యేక కార్యక్రమాలలో సాంస్కృతిక సారథులు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కె.రాము, సాంస్కృతిక సారథి సభ్యులు బండ వెంకన్న,ఐలేష్ కుమార్, భరత్, దర్శనం యుగంధర్, సురేష్, దప్పు శ్రీను, నరేష్, ప్రవీణ్, గౌరారపు యుగేందర్, బక్కీ యాది, కందుకూరి అనిల్, పరమేష్, పాష, కవిత,రోజా, రాజ్యలక్ష్మి, అశ్విని, సింధుజ, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ అడుగు ప్రజల కోసమే..



- **ప్రజల రోజువారీ జీవితాల్లో మార్పు తెచ్చేందుకు చొరవ**
- **ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి**
- **మంత్రి శ్రీధర్‌బాబు కీలక వ్యాఖ్యలు**

**హైదరాబాద్, జూలై 31:** మా ప్రజా ప్రభుత్వం వేసే ప్రతి అడుగు తెలంగాణ ప్రజల కోసమేనని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. గురువారం హైదరాబాలోని యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయ ప్రాంగణంలో రూ.1.5 కోట్లతో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కార్పొరేషన్(టీజీఐఐసీ) అత్యాధునిక వసతులతో నిర్మించిన 'తెలంగాణ స్టేట్ కాన్సులర్ వెయిటింగ్ ఏరియా'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్‌కు ప్రతిరోజూ 3వేల మందికి పైగా సందర్శకులు వస్తుంటారు. వేచి చూసేందుకు సరైన సౌకర్యాలు లేక ఇక్కడికొచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మా దృష్టికొచ్చింది. క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ఎక్కడెక్కడె ఏం అవసరమో గుర్తించి అందుకు అనుగుణంగా అత్యాధునిక వసతులతో కూడిన వెయింటింగ్ ఏరియాను అందుబాటులోకి తీసుకొచ్చాం. కేవలం పారిశ్రామిక, సాంకేతిక రంగాలకే పరిమితం కాకుండా, ప్రజల రోజువారీ జీవితాల్లో మార్పు తెచ్చేం దుకు మా ప్రభుత్వం తీసుకుంటున్న చొరవకు ఇది నిదర్శనమని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. 'తెలంగాణ, అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి మా ప్రభుత్వం చిత్తశుద్ధి తో కృషి చేస్తోంది. ఫార్మా, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఈవీ రంగాల్లో అమెరికా మన రాష్ట్రానికి అగ్రగామి వ్యాపార భాగస్వామి, మన ఐటీ ఎగుమతుల్లో 38 శాతం ఉత్తర అమెరికాకు జరుగుతున్నాయి. గూగుల్, అమెజాన్, యాపిల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలకు హైదరాబాద్ నిలయంగా ఉంది. ఈ ఏడాది ఒక్క జనవరిలోనే అమెరికా కంపెనీలు మన రాష్ట్రంలో రూ.31,5 00 కోట్ల పెట్టుబడులను పెట్టాయి. ఫలితంగా 30వేల కొత్త ఉద్యోగాలు సృష్టించబడ్డాయి' అని చెప్పారు. ఈ కొత్త వెయిటింగ్ ఏరియా ద్వారా అంతర్జాతీయ భాగస్వామ్యాలు కేవలం వ్యాపారానికే పరిమితం కా కుండా ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు కూడా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాన సమస్యలపైనా చర్చలు ఏవీ?

పార్లమెంటులో ఎంపిలకు ప్రజల సమస్యలు పట్టడంలేదు. ఆపరేషన్ సిందూర్‌పై ఎట్టకేలకు చర్చ సాగింది. దీనిపైనా ఈకలు పీకాలని చూశారు. దేశ సార్వభౌమత్వానికి, దేశ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయాల్లో కూడా విపక్షాలు ఐక్యత ప్రదర్శించలేక పోయారు. అన్నింటికి మించి సిందూర్ పేరు పెట్టడంపై జయాబచ్చన్ అభ్యంతరం తెలపడం ఆమె అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. పేరు ఏది పెట్టాలి.... ఉగ్రవాదులను ఎప్పుడు చంపాలి... ఉగ్రవాదులు పాక్‌కు చెందిన వారేనా...కాశ్మీర్‌లోకి వారెలా వచ్చారు... ఎందుకు యుద్దం ఆపారు.. వంటి సమస్యలు తప్ప ఉగ్రమూకలను ఉసిగొల్పిన పాక్‌ను పీచమణిచామా లేదా అన్నది ఎవ్వరూ మాట్లాడలేదు. ఏం మాట్లాడితే రాజకీయంగా లబ్ది కలుగుతుందో అదే మాట్లాడాలని విపక్ష సభ్యులు నిర్ణయించారు. వారు కాలం గడిపితే చాలని అధికార బిజెపి పక్షం కూడా ఆశిస్తోంది. అసలు సమస్యలు ప్రస్తావించడం బిజెపికి కూడా ఇష్టం లేదు. బీహార్ ఓట్ల సవరణ కూడా ఇలాంటిదే. దీనిపై రచ్చ చేయడం ద్వారా లబ్దిపొందాలన్న లక్ష్యం తప్ప ప్రజలపై వీరికి ప్రేమ లేదు. ప్రజలు ఏమైతే మాకేంటన్న ధోరణితో మన ఎంపిలు పార్లమెంటును ఉపయోగించుకుంటున్నారు. ధర్మస్థలిలో ఆక్రందనలు వినిపించడం లేదు. అక్కడ అధికారంలో కాంగ్రెస్ న్యాయబద్దమైన తక్షణ విచారణకు పూనుకోలేదు. కేవలం సిట్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దీనిని అత్యవసర కేసుగా గుర్తించి, అక్కడ నిజంగానే అమ్మాయిలన మానప్రాణాలు పోయాయా అని తర్కించడం లేదు. మహిళా ఎంపిలకు కూడా ధర్మస్థలి గురించి చర్చించాలన్న ఆలోచన రాకపోవడం దుర్మార్గం. సిందూర్ పేరెందుకు పెట్టారన్న జయాబచ్చన్ కనీసం ధర్మస్థలి ఘోరాలపై దృష్టి పెట్టివుంటే ఆమెను అభినందించేవారు. ఇకపోతే పార్లమెంటులో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క సమస్య చర్చకు రావడం లేదు. ప్రజలు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. దీనిని ఎలా అధిగమిద్దామనే విషయంలో చర్చ లేదు. ఒక్కొక్క ఎంపి లక్షల్లో జీత భత్యాలు తీసుకుంటున్నారు. వారికి ప్రజల ఈతిబాధలు పట్టడం లేదు. ఎందుకంటే.. ఇటీవలి కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు ప్రముఖ కంపెనీలు రాత్రికిరాత్రే ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. వీరంతా రోడ్డున పడుతున్నారు. కేవలం ఖర్చులు తగ్గించుకునే క్రమంలో ఇలా చేస్తున్నారు. వీరి ఉద్యోగాలు పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్న కంనెనీలపై చర్యలు లేవు. కోటి ఆశలతో ఐటి రంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని దుస్థితి నెలకొంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్),ఇన్ఫోసిస్ లాంటి సంస్థలు ఎడాపెడా ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. టిసిఎస్ తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు– కొద్దిరోజుల క్రితం ప్రకటన చేసింది. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట. ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసుకుందన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అనుబంధ రంగాలపై కూడా పడుతున్నట్లు– పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపెనీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాల పెంపు బాధ్యతను సంస్థలే స్వీకరించాలి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మానుకోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగుతున్న సంక్షోభంపై ఉద్యమించాల్సి ఉంది. దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో ఆరువేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం. భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు– వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను చెబుతూ తప్పించుకుంటున్నాయి. వీటిపై ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఈ సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించాల్సి ఉంది. ప్రభుత్వం కూడా సమాధానం ఇవ్వాల్సి ఉంది.

# యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు

## ఎట్టకేలకు తప్పదంటూ ప్రకటించిన ఐసీఐసీఐ?

**న్యూఢిల్లీ, జూలై 31:** యూపీఐ ఆధారిత లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న వేళ ఇటీవల కేంద్రం సుంకాలు విధించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. కానీ, ప్రభుత్వం దీనిని తోసిపుచ్చింది. సాధారణంగా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులపై ప్రస్తుతం ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే, అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను ప్రవేశపెట్టనున్నట్లు ఇటీవల వార్తలు రాగా.. కేంద్రం వాటిని కొట్టివేసింది. అయితే, గతవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఉండాలని అభిప్రాయపడ్డారు.ఇది ఎప్పటికీ ఉచితంగా ఉండకూడదు. దీనిపై ఛార్జీలు అవసరం. ఎవరో ఒకరు వాటిని భరించాలని అన్నారు. ఇప్పుడు చిన్నిచిన్న దుకాణాలు మొదలు మాల్స్ వరకు ప్రతిచోటా గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే లావాదేవీలే జరుగుతున్నాయి. దీంతో ఆయా పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు వసూలుచేసేందుకు ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ సిద్ధమైంది. యూపీఐ లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్న పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించనుంది. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ ఫీజులు వసూలుచేయనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఈనెల




ఆరంభంలోనే పేమెంట్ అగ్రిగేటర్లకు ఐసీఐసీఐ బ్యాంక్ సమాచారమిచ్చినట్లు తెలుస్తోంది. ఐసీఐసీఐలో ఎస్క్రో ఖాతాను నిర్వహించే అగ్రిగేటర్‌పై ప్రతి లావాదేవీకి 2 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.6 వరకు ఛార్జీలు విధించనుందట. ఇక, ఎస్క్రో ఖాతా లేనివారైతే.. ఈ ఛార్జీలు రెట్టింపు కానున్నాయి. అంటే ప్రతి లావాదేవీకి 4 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.10 వరకు ఫీజులు వసూలుచేయనున్నట్లు– సమాచారం. ఈ ఛార్జీలతో ఐసీఐసీఐ బ్యాంక్ ఉన్న మర్చెంట్స్‌పై ఎలాంటి అదనపు భారం పడదు. కేవలం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మర్చంట్స్ కోసం డిజిటల్ పేమెంట్లు– నిర్వహించే పేమెంట్ అగ్రిగేటర్లపై మాత్రమే ఛార్జీలు ఉండనున్నట్లు– ఐసీఐసీఐ తమ నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. యూపీఐ లావాదేవీల నిర్వహణకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇప్పటివరకు ఐసీఐసీఐ బ్యాంకు భరిస్తోంది. ఈ క్రమంలోనే ఖర్చుల భారాన్ని తగ్గించుకునేందుకు బ్యాంకు ఈ ఛార్జీలు విధిస్తోన్నట్లు– సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది.

# పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం


- 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే
- ఫిరాయింపులపై పార్లమెంట్ సమీక్షించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం తీర్పు




**న్యూఢిల్లీ, జూలై 31:** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను అనుమతించిన సుప్రీం ధర్మాసనం.. వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వేటు వేయాలంటూ బీఆర్ఎస్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ గవాయ్ తోసిపుచ్చారు. అదే సమయంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ గవాయ్ ఆదేశించారు. కాగా, ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపుల కేసుపై స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యం చేసుకోవచ్చా లేదా అనే దానిపై సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు నడిచాయి. ఈ వాదనల అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. బిఆర్ఎస్ నుంచి పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలని సూచించింది. ఏ ఎమ్మెల్యే అయినా.. స్పీకర్ పక్రియను పొడిగించాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చు. రాజకీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీయాంశంగా మారింది. దాన్ని అరికట్టకపోతే.. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉందని వ్యాఖ్యానించారు. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్.. దేవేంద్ర నాథ్ మున్షి లాగా.. అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227 లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారని తీర్పులో ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం అర్ధరహితంగా అని పేర్కొంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసు జారీ చేయడం దురదృష్టకరం అని వ్యాఖ్యానించింది. అపరేషన్ సక్సెస్.. పేషెంట్ డైడ్' అన్న సూత్రం వర్తించకూడదని వ్యాఖ్యానించింది.ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాలి. ఇలాంటి చర్యలు ఏళ్ల తరబడి సాగడం వల్ల అర్ధరహితంగా మారుతుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకొనేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి, ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడికౌశిక్‌రెడ్డి, కేపీవివేకానంద, జి.జగదీశ్‌రెడ్డి, పల్లారాజేశ్వర్‌రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్, భాజపా శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ ఏడాది జనవరి 15న దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో తొమ్మిదిసార్లు విచారణకు వచ్చాయి. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం అన్నిపక్షాల వాదనలు విన్న తర్వాత ఏప్రిల్ 3న తీర్పును రిజర్వు చేసింది. ఇందులో ప్రతివాదులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, ఎ.గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లు ఉన్నారు. సుదీర్ఘ వాదనల అనంతరం గురువారం తీర్పు వెలువడింది. దీనిని బిఆర్ఎస్ నేతలు స్వాగతించాలి.

# తిరుమలలో రీల్స్ చేస్తే చర్యలు

## హెచ్చరించిన టిటిడి అధికారులు



**తిరుమల, జూలై 31:** రీల్స్ పిచ్చిలో కొందరు తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తున్నారు. అలాగే స్వామికి అపచారం చేస్తున్నారు. దీనిపై టిటిడి తీవ్రంగా స్పందించింది. ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తిరుమల శ్రీవారి ఆలయం ముందు, మాడ వీధుల్లో కొంతమంది వెకిలి చేష్టలు, డ్యాన్స్‌లతో సోషల్ మీడియా రీల్స్ చేస్తుండటంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి వీడియోలు చిత్రీకరించేవారిని తితిదే విజిలెన్స్ సిబ్బంది గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించింది. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఈ తరహా చర్యలు ఆధ్యాత్మిక వాతావరణానికి విఘాతం కలిగిస్తున్నాయని తితిదే పేర్కొంది. పవిత్రమైన క్షేత్రంలో ఇలాంటి అభ్యంతరకర, అసభ్యకర చర్యలు అనుచితమని.. ఇక్కడ కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కావాలని సూచించింది. తిరుమల క్షేత్రం భక్తి, ఆరాధనలకు నిలయమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పేర్కొంది. శ్రీవారి దర్శనార్థం వచ్చే లక్షలాది మంది భక్తుల మనోభావాల పట్ల గౌరవం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని.. క్షేత్ర పవిత్రతకు భంగం కలిగేలా వ్యవహరించే వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని తితిదే తెలిపింది.

# భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం

## కేంద్రంపై రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ, జూలై 31:** భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవ స్థితిలో ఉందని ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మినహా అందరికీ తెలుసునని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థను బిజెపి నాశనం చేసిందని ధ్వజమెత్తారు. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ విమర్శ గురించి పార్లమెంట్ ఎదుట గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు. అవును, ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈవిషయం తెలుసునని అన్నారు. ట్రంప్ వాస్తవాన్ని వెల్లడించినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. ఇందులో ఆశ్చర్యం లేదని, అదానీకి సహాయం అందించడం కోసం బిజెపి ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని అన్నారు. అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటుందని, ఆవిషయాన్ని ట్రంప్ స్పష్టం చేస్తారని, ట్రంప్ చెప్పినట్లు ప్రధాని మోడీ చేస్తారని అన్నారు. భారతదేశ దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు– ప్రకటించిన తర్వాత, భారత్,రష్యాల ఆర్థిక వ్యవస్థలు నిర్జీవమైనవని అమెరికా అధ్యక్షులు ప్రకటించిన సంగతి తెలిసిందే.



# కేకేఆర్ జట్టు కెప్టెన్‌గా కేఎల్ రాహుల్?

ఇంగ్లండ్‌లో కేఎల్ రాహుల్ బ్యాట్ పరుగుల వర్షం కురిపిస్తోంది. ఈ సిరీస్‌లో ఇప్పటికే రెండు సెంచరీలు సాధించిన రాహుల్‌పై ఒక సంచలన వార్త బయటికొచ్చింది. ఐపీఎల్ 2026లో కేఎల్ రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్ బదులు కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఆడబోతున్నాడట. కేకేఆర్ జట్టు అతన్ని ఎలాగైనా ట్రేడ్ ద్వారా తమ స్క్వాడ్‌లోకి తీసుకోవాలని చూస్తోందని తెలుస్తోంది. గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ రాహుల్‌ను రూ. 14 కోట్లకు కొనుగోలు చేసింది. అతను 13 ఇన్నింగ్స్‌లలో 539 పరుగులు చేశాడు. ఇప్పుడు ఈ కొత్త వార్త క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు ఇప్పుడు మంచి కెప్టెన్ అవసరం. గత సీజన్‌లో జట్టుకు అజింక్య రహానే కెప్టెన్‌గా ఉన్నాడు, కానీ టీమ్ ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది, వారి ప్రదర్శన కూడా నిరాశపరిచింది. దీంతో కేకేఆర్ ఇప్పుడు భారీ మార్పులకు సిద్ధంగా ఉంది. అందుకే వారు కేఎల్ రాహుల్‌ను జట్టులోకి తీసుకొచ్చి కెప్టెన్‌గా చేయాలని భావిస్తున్నారు. కేఎల్ రాహుల్ కోసం కేకేఆర్ ఏకంగా రూ. 25 కోట్ల వరకు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉందట. కేఎల్ రాహుల్ కేవలం ఒక మంచి బ్యాట్స్‌మెన్ మాత్రమే కాదు, అతను కెప్టెన్, వికెట్ కీపర్ పాత్రలను కూడా సమర్థవంతంగా పోషించగలడు. అందుకే కేకేఆర్ అతని కోసం ఇంత భారీ మొత్తాన్ని వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 వేలానికి ముందు కేకేఆర్ ఒక పెద్ద తప్పు చేసింది. టీమ్‌కు మూడో ఐపీఎల్ టైటిల్ అందించిన కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌ను కేకేఆర్ రిటైన్ చేసుకోలేదు. దీని పర్యవసానంగా, అయ్యర్ పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా మారాడు. అయ్యర్ వెళ్లిపోవడంతో కేకేఆర్‌కు పెద్ద నష్టం వాటిల్లింది. మొదట కెప్టెన్ మారాడు, ఆ తర్వాత టీమ్ ఆడే విధానం కూడా మారిపోయింది. గత సీజన్‌లో 14 మ్యాచ్‌లలో కేవలం 5 మ్యాచ్‌లలో మాత్రమే గెలవగలిగింది. ఇప్పుడు ఐపీఎల్ 2026కు ముందు, కేకేఆర్ తమ హెడ్ కోచ్ చంద్రకాంత్ పండిట్‌ను కూడా తొలగించింది. ఒకప్పుడు ఈ జట్టు బౌలింగ్ విభాగాన్ని పటిష్టం చేసిన భరత్ అరుణ్ కూడా లక్నో సూపర్ జెయింట్స్‌కు మారారు. ప్రస్తుతం కేకేఆర్ ఎలాగైనా కేఎల్ రాహుల్‌ను జట్టులోకి తీసుకొచ్చి టీమ్ బ్యాలెన్స్‌ను సెట్ చేసుకోవాలని చూస్తోంది. అయితే, ఢిల్లీ క్యాపిటల్స్ కేఎల్ రాహుల్‌ను రిలీజ్ చేస్తుందా అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న.

# ఒలింపిక్స్ 2028-క్రికెట్ పోటీలనుంచి పాకిస్థాన్, న్యూజిలాండ్ ఔట్!




2028 లాస్ ఏంజిలెస్‌లో జరగనున్న ఒలింపిక్ క్రీడల్లో పాకిస్థాన్‌కు గట్టి షాక్ తగిలే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు 128 సంవత్సరాల తర్వాత విశ్వక్రీడల్లో క్రికెట్ తిరిగి వచ్చింది. ఈ పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ పట్టేయాలని భారత్ సహా అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడే పలు టాప్ దేశాలు ఆశిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే పాకిస్థాన్, న్యూజిలాండ్‌కు భారీ షాక్ తగిలే ఛాన్స్ ఉంది. ఈ రెండు జట్లు 2028 ఒలిపింక్స్?కు అర్హత సాధించవు అని ప్రచారం సాగుతోంది. అయితే విశ్వక్రీడల్లో పురుష, మహిళల క్రికెట్ జట్ల పోటీలు ఉండనున్నాయి. ఆరు చొప్పున జట్లు టీ20 ఫార్మాట్‌లో పోటీ పడుతాయని ఒలింపిక్స్ కమిటీ ఇప్పటికే ప్రకటన చేసింది. అయితే పోటీలో పాల్గొనే ఆ ఆరు జట్లు ఏవో మాత్రం అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అధికారికంగా ఇప్పటిదాకా ప్రకటించలేదు. అలాగే 2028లో ఒలింపిక్స్‌కు క్వాలిఫికేషన్ ప్రక్రియను కూడా ఇంకా నిర్ణయించలేదు. దీంతో 128 ఏళ్ల తర్వాత క్రికెట్ వచ్చేసిందని సంతోషించినా, ఏయే జట్లు అర్హత సాధిస్తాయోనని స్పష్టత లేక అభిమానులు గందరగోళానికి గురవుతున్నారు. తాజాగా సింగపూర్ వేదికగా ICC వార్షిక సమావేశం జరిగింది. ఇందులో ఒలింపిక్స్‌కు అర్హత ప్రక్రియను ఖరారు చేసినట్లు అంతర్జాతీయ మీడియా నివేదికలు వెల్లడించాయి. ఆ నివేదిక ప్రకారం న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక జట్లు పురుషుల విభాగంలో పాల్గొనే అవకాశం లేనట్లు సమాచారం. ఈ పోటీల ఎంపికకు ఐసీసీ ప్రాంతీయత అర్హత విధానాన్ని అవలంభించాలని భివిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన ఆసియా, ఓషియానియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా ఇలా ఐదు ఖండాల నుండి ఒక్కొక్క జట్టునే ఒలింపిక్స్‌లో ఉంచాలని ఐసీసీ ప్రతిపాదించిందట! ఈ ప్రక్రియ ప్రకారం ప్రస్తుత T20 ర్యాంకింగ్ ఆధారంగా ఆసియా నుంచి భారత్, ఓషియానియా నుంచి ఆస్ట్రేలియా, యూరప్ నుంచి గ్రేట్ బ్రిటన్, ఆఫ్రికా నుంచి సౌతాఫ్రికా జట్లు ఆయా ఖండాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి. అలాగే ఈ పోటీలకు అమెరికా ఆతిథ్యం ఇస్తుండంతో ఆ జట్టు నేరుగా అర్హత సాధిస్తుంది. వెస్టిండీస్ ఆరో జట్టుగా అర్హత సాధించవచ్చు. కానీ దాని ప్రక్రియ భిన్నంగా ఉంటుంది. ఇక వచ్చే ఏడాది T20 ప్రపంచ కప్ తర్వాత మహిళా జట్లను అధికారికంగా ప్రకటిస్తారు. టీమ్స్ క్వాలిఫికేషన్‌కు ఇదే ప్రక్రియ ఫైనలైజ్ అయితే పెద్ద జట్లు న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక 2028 ఒలింపిక్స్ పోటీలకు అర్హత సాధించలేవు. ఎందుకంటే T20 ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా కంటే న్యూజిలాండ్ వెనుక ఉంది. ఆసియా నుంచి భారత్? అగ్రస్థానంలో ఉండగా పాకిస్థాన్, శ్రీలంక, ఆఫ్గానిస్థాన్ వంటి జట్లు ఒలింపిక్స్‌కు వెళ్లే అవకాశాన్ని కోల్పోతాయి. అయితే ఈ అర్హత ప్రక్రియ ప్రతిపాదనకు పాకిస్థాన్, న్యూజిలాండ్ అసంతృప్తిని వ్యక్తం చేశాయట. మరి ఒలింపిక్స్‌కు అర్హత ప్రక్రియా ఎలా ఉంటుందో? ఏయే జట్లు అర్హత సాధిస్తాయో చూడాలి!

# బ్యాటింగ్‌లో తడబడ్డ భారత్

## తొలి రోజు ఇంగ్లండ్‌దే..
## తొలి ఇన్నింగ్స్‌లో 204/6
## ఆదుకున్న కరుణ్
## రాణించిన ఇంగ్లిష్ పేసర్లు




ఓవల్: ఇంగ్లండ్‌తో సిరీస్‌ను 2-2తో సమం చేయాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తూ తడబాటుకు గురైంది. టాస్ గెలిచి పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకున్న ఇంగ్లండ్ పేసర్లు కట్టడిచేయడంతో టీమ్‌ఇండియా ప్రధాన బ్యాటర్లంతా పెవిలియన్‌కు క్యూ కట్టారు. పలుమార్లు వర్షం అంతరాయం కల్గించిన మ్యాచ్‌లో 64 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. తొలిరోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. కరుణ్ నాయర్ (98 బంతుల్లో 52 నాటౌట్, 7 ఫోర్లు) అర్ధ శతకంతో రాణించగా సాయి సుదర్శన్ (108 బంతుల్లో 38, 6 ఫోర్లు) భారత్‌ను ఆదుకున్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో గస్ అట్కిన్సన్ (2/31) జోష్ టంగ్ (2/47) తలా రెండు వికెట్లు తీయగా వోక్స్ ఒక వికెట్ తీశాడు.

### ఓపెనర్లు విఫలం

ఇంగ్లండ్ ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్‌కు వచ్చిన భారత్.. తొలి సెషన్ నుంచే ఇబ్బందులు ఎదుర్కొంది. పిచ్‌పై ఉన్న పచ్చికతో పాటు మబ్బులు పట్టి ఉన్న వాతావరణాన్ని వినియోగించుకుంటూ ఇంగ్లిష్ పేసర్లు కట్టుదిట్టమైన బంతులేయడంతో భారత్‌కు పరుగుల రాక గగనమైంది. అట్కిన్సన్ వేసిన ఇన్నింగ్స్ నాలుగో ఓవర్లో బంతిని తప్పుగా అంచనా వేసిన జైస్వాల్ (2) వికెట్ల ముందు దొరికిపోయాడు. మూడో స్థానంలో వచ్చిన సాయి-ంతో కలిసి రాహుల్ (14).. ఆచితూచి ఆడాడు. అయితే డ్రింక్స్ విరామం తర్వాత వోక్స్ ఓవర్లో రాహుల్.. బంతిని కట్ చేయబోయి వికెట్ల మీదకు ఆడుకోవడంతో అతడి ఇన్నింగ్స్ ముగిసింది. ఈ క్రమంలో సాయితో జతకలిసిన గిల్(21) భారత ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే యత్నం చేశాడు. లంచ్ విరామానికి రెండు ఓవర్ల ముందు ఓవల్‌ను వర్షం ముంచెత్తింది. కొద్దిసేపటి తర్వాత వాన ఆగినా ఔట్‌ఫీల్డ్ తడిగా ఉండటంతో సుమారు రెండు గంటల పాటు ఆట నిలిచిపోయింది.

### లేని పరుగు కోసం యత్నించి..

విరామం తర్వాత తిరిగి ప్రారంభమైన ఆటలో భారత్‌కు అట్కిన్సన్ మరో షాకిచ్చాడు. అతడు వేసిన 28వ ఓవర్లో రెండో బంతిని గిల్ ఫార్వర్డ్ షార్ట్ లెగ్ దిశగా ఆడాడు. నాన్ట్సెస్ట్రైకర్ ఎండ్‌లో సాయి వద్దని వారించినా గిల్ సింగిల్ తీసేందుకు యత్నించి దాదాపు సగం క్రీజు దాకా వచ్చి మళ్లీ వెనక్కి వెళ్లబోయాడు. కానీ అప్పటికే బంతినందుకున్న అట్కిన్సన్.. నేరుగా వికెట్లను గురిచూసి కొట్టడంతో భారత సారథి నిరాశగా వెనుదిరిగాడు. గిల్ ఔటైన తర్వాత పది బంతులకే మళ్లీ వర్షం ప్రారంభమైంది.

### ఆదుకున్న కరుణ్




టీ తర్వాత ఆట పున:ప్రారంభమవగా శార్దూల్ స్థానంలో జట్టులోకి వచ్చిన కరుణ్ నాయర్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మొదట సాయితో కలిసి ఇంగ్లండ్ బౌలర్లను దీటుగా ఎదుర్కున్న అతడు.. వాషింగ్టన్ (19 నాటౌట్)తో అజేయమైన ఆరో వికెట్‌కు 51 పరుగులు జోడించాడు. క్రీజులో కుదురుకుని అర్ధ శతకం దిశగా సాగుతున్న సాయి.. టంగ్ 36వ ఓవర్లో కీపర్ స్మిత్‌కు క్యాచ్ ఇవ్వడంతో భారత్ నాలుగో వికెట్ కోల్పోయింది. భారత్ భారీ ఆశలు పెట్టుకున్న రవీంద్ర జడేజా (9) సైతం టంగ్ ఓవర్లో సాయి మాదిరిగానే కీపర్‌కు క్యాచ్ ఇవ్వడంతో భారత్ కష్టాలు రెట్టింపయ్యాయి. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ ఆడుతున్న ధ్రువ్ జురెల్ (19) కూడా వారిబాటే పట్టాడు. ఈ క్రమంలో మాంచెస్టర్ సెంచరీ హీరో వాషింగ్టన్, కరుణ్.. వికెట్ల పతనానికి అడ్డుకట్ట వేసి రోజును ముగించారు.

### గిల్ అరుదైన ఘనత

కెప్టెన్‌గా తన తొలి టెస్టు సిరీస్‌లోనే గిల్ దిగ్గజాల సరసన నిలిచాడు. ఈ సిరీస్‌లో టాప్ స్కోరర్‌గా ఉన్న భారత సారథి (743).. ఐదో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 11 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత సారథిగా నిలిచాడు. గతంలో ఈ రికార్డు సునీల్ గవాస్కర్ (1978/79లో వెస్టిండీస్‌తో 732 రన్స్) పేరిట ఉండేది. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ (2016/17లో ఇంగ్లండ్ పై 655) మూడో స్థానంలో ఉన్నాడు.

### సంక్షిప్త స్కోర్లు

భారత్ తొలి ఇన్నింగ్స్: 64 ఓవర్లలో 204/6 (కరుణ్ 52బి, సాయి 38, అట్కిన్సన్ 2/31, టంగ్ 2/47)

# ప్రో కబడ్డీ లీగ్‌కు రంగం సిద్ధం




ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ ఘనంగా ప్రారంభమయ్యేందుకు రంగం సిద్ధమైంది. ఈసారి నాలుగు వేదికల్లో టోర్నీని నిర్వహించేందుకు ప్లాన్ రెడీ చేశారు నిర్వాహకులు. ఆగస్టు 29 నుంచి ప్రారంభం కానున్న ఈ లీగ్‌లో వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ అంతటా 12 జట్లు ట్రోఫీ కోసం తలపడతాయి. ఈ టోర్నమెంట్ ఆగస్టు 29న వైజాగ్‌లోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానుంది. ఆరంభ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్ మధ్య మ్యాచ్ జరగనుంది. అదే రోజు రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణేరి పల్టన్స్ తలపడనున్నాయి. అయితే ఈ మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రో కబడ్డీ లీగ్ నిర్వాహకులు విడుదల చేశారు. దాదాపుగా ఏడేళ్ల తర్వాత వైజాగ్ వేదికగా కబ్బడ్డీ మ్యాచ్‌లు జరగనున్నాయి. దీంతో కబ్బడ్డీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే హోమ్ టీమ్ అయిన తెలుగు టైటాన్స్ 2018లో చివరిసారిగా ఆరోస్థానాన్ని చేరినా.. ఆ తర్వాత జరిగిన అన్ని సీజన్లలో టేబుల్‌ల్లో అట్టడుగుకే పరిమితమైంది. ఈసారైనా బలంగా సత్తా చాటాలని తెలుగు టైటాన్స్ జట్టు ప్రణాళికలు రచిస్తుంది. వైజాగ్‌లో మ్యాచ్‌లు ముగిసిన తర్వాత రెండో భాగం జైపూర్ లోని ఇండోర్ హాల్‌లో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. మూడో దఫా చెన్నై.. చివరిగా ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఢిల్లీ వేదికగా జరగనున్నాయి. ప్రస్తుతం లీగ్ షెడ్యూల్ విడుదల చేసిన ప్రో కబ్బడ్డీ లీగ్ నిర్వాహకులు.. ప్లే ఆఫ్స్ షెడ్యూల్‌ను త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. ఈ ప్రో కబ్బడ్డీ సీజన్ 12 ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ లేదా జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.




# పంత్ రికవర్ కావడానికి కనీసం 6 వారాల సమయం పట్టొచ్చు

పంత్ రీహ్యాబిలిటేషన్ ప్రాసెస్ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. 'నేను కోలుకోవాలని అభిమానుల నుంచి వస్తున్న విషెస్‌లు, వారు చూపిస్తున్న ప్రేమను అభినందిస్తున్నా. మీ దీవెనలే నాకు కొండంత బలాన్ని అందించి, నాలో ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి. క్రమంగా నా కాలి గాయాన్ని నయం చేసుకునే పనిలో పడ్డాను. ఫ్రాక్చర్ పూర్తిగా నయం కాగానే రీహ్యాబిలిటేషన్ మొదలు పెడతాను. ఓపికగా ఉంటూ రొటీన్‌లను పాలో అవుతూ గాయం నుంచి కోలుకోవడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాను. దేశానికి ఆడటమనేది నా జీవితంలోనే గర్వకారణమైన సందర్భం. నేనెంతో ప్రేమించే ఆటను ఆడేందుకు వేచిచూడలేకపోతున్నాను' అని పంత్ నోట్ షేర్ చేశాడు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ స్టార్ట్ కానుంది. అప్పటి వరకు ఫిట్‌నెస్ సాధించాలనే పట్టుదలతో పంత్ ఉన్నాడు. అతడు రికవర్ కావడానికి నెలన్నర సమయం పట్టినా, ఆలోగా కోలుకుంటే టీ20 ఫార్మాట్‌లో జరిగే ఆసియా కప్‌కి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అందులోనూ ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్‌లు ఉన్నాయి. ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌ల్లో తన పవర్ చూపించాలనే పట్టుదల మీద పంత్ ఉన్నాడు. అయితే, ప్రస్తుత టీ20 జట్టులో పంత్ ఉండట్లేదు. అతడి ప్లేస్‌లో సంజు శాంసన్ వికెట్ కీపర్ బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. కానీ సంజూ పెద్దగా సక్సెస్ అవ్వట్లేదు. దీంతో పంత్ తిరిగి టీ20 స్క్వాడ్‌లోకి వచ్చే అవకాశం ఉంది. పంత్ సంకల్పం గురించి కొత్తగా చెప్పడానికి ఏం లేదు. ఘోర ప్రమాదం నుంచి బయటపడి ఊహించని విధంగా రీఎంట్రీ ఇచ్చాడు. ఏ ఫార్మాట్‌లో ఆడినా రికార్డులు బ్రేక్ చేస్తున్నాడు. ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టులో 37 పరుగుల వద్ద రివర్స్ స్వీప్ ఆడబోయి కాలికి గాయం చేసుకున్నాడు. గాయం పెద్దదైనా రెండో రోజు టీమ్ అవసరాల కోసం కుంటుకుంటూనే క్రీజులోకి వచ్చాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసి టీమిండియా స్కోర్ బోర్డ్‌ని 350 పరుగులు దాటించాడు. ఈ టెస్టుని డ్రాగా ముగించడంలో పంత్ చేసిన పరుగులు కూడా కీలకంగా మారాయి. అవసరమైతే, రెండో ఇన్నింగ్స్‌లో కూడా పంత్ బ్యాటింగ్‌కి వచ్చేవాడేనని క్రికెట్ మాజీలు చెబుతున్నారు. మూడో టెస్టులో వికెట్ కీపింగ్ చేస్తుండగా పంత్ ఎడమచేతి బొటనవేలికి గాయమైంది. దీంతో ధ్రువ్ జురెల్ (%ఇష్ట్రతీబజ జీబతీవశ్రీ%) వికెట్ కీపింగ్ చేశాడు. నాలుగో టెస్టులోనూ అతడే కీపర్‌గా ఉన్నాడు. ఇప్పుడు ఇంగ్లాండ్ టూర్ నుంచి పంత్ ఔట్ కావడంతో ఐదో టెస్టులో ధ్రువ్ జురెల్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ చివరి టెస్టు జులై 31 నుంచి లండన్‌లోని ఓవల్ స్టేడియంలో ప్రారంభం కానుంది.

# ప్రేక్షకులను ఆకట్టుకునేలా కింగ్డమ్ మూవీ

**విజయ్ అభిమానులకు పండగలాంటి సినిమా**

విజయ్ దేవరకొండ సినిమా వస్తుందంటే యవతలో అమితాసక్తి నెలకొంటుంది. వరుస సినిమాలు చేస్తున్నా, బాక్సాఫీస్ వద్ద మేజిక్ క్రియేట్ చేయడంలో తడబడుతున్నారు. ఈ నేపథ్యంలో గౌతమ్ తిన్ననూరితో కలిసి ఆయన చేసిన తాజా చిత్రం 'కింగ్డమ్' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక కథలోకి వెళితే...సూరి (విజయ్ దేవరకొండ) ఓ కానిస్టేబుల్. చిన్న వయసులోనే కుటుంబానికి దూరమైన తన అన్న శివ (సత్యదేవ్) జాడ కోసం వెతుకుతుంటాడు. ఆ ప్రయత్నంలో ఉండగానే పోలీస్ అధికారులకీ సూరికి మధ్య గొడవ జరుగుతుంది. అది తన పై అధికారుల వరకూ వెళ్తుంది. అందుకు సంబంధించి విచారణ జరుగుతున్నప్పుడు ఊహించని రీతిలో సూరికి ఓ మిషన్ బాధ్యతల్ని అప్పజెబుతారు. సూరి వెతుకుతున్న తన అన్న శివ ఆచూకీ శ్రీలంక సమీపంలోని దివి అనే ఓ ద్వీపంలో ఉందని, గూఢచారిగా అక్కడ పనిచేయాలని చెబుతారు. తన అన్న కోసం ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధమైన సూరి... పై అధికారి చెప్పినట్టే శ్రీలంకలో అడుగు పెడతాడు. అత్యంత ప్రమాదకరమైన స్మగ్లింగ్ కార్టెల్ అదుపాజ్ఞల్లో ఉన్న దివిలోకి సూరి ఎలా అడుగు పెట్టాడు?ఇంతకీ శివ ఆ దివికి ఎందుకు వెళ్లాడు? ఆ ద్వీపంలో ఉన్న తెగకీ, శివకీ సంబంధం ఏమిటి? అక్కడి తెగ 70ఏళ్లుగా ఎవరి రాకకోసం ఎదురు చూస్తూ ఉంటుంది? తన అన్నతో కలిసి సూరి తిరిగొచ్చాడా?అన్నది చిత్ర కథ. అన్నదమ్ముల చుట్టూ తిరిగే గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇది. తెలుగులో ఇలాంటి కథలు కొత్తేమీ కాదు కానీ, మిగతావాటితో పోలిస్తే దీనిలో అన్నదమ్ముల బంధం, ద్వీపంలో చిక్కుకుపోయిన ఓ తెగ నేపథ్యమే 'కింగ్డమ్'ను భిన్నంగా నిలుపుతుంది. గ్యాంగ్‌స్టర్ కథలకి డ్రామా కీలకం. ఆ విషయంలో దర్శకుడు గౌతమ్ తిన్ననూరి రచన బలమైన ప్రభావమే చూపిస్తుంది. డ్రామాతోపాటు కథా ప్రపంచంలో లీనం చేసే విజువల్స్, వాటికి మరింత బలాన్నిచ్చే సంగీతం, తెరపైన పాత్రలు తప్ప నటులే కనిపించని అభినయాలు... ఇలా అన్నీ ఉన్నా ఆ స్థాయిలో భావోద్వేగాలు బలంగా పండించలేకపోయా రు. 1920ల నాటి నేపథ్యాన్ని తెరపై ఆవిష్కరిస్తూ కథని ఆసక్తికరంగా మొదలు పెట్టాడు దర్శకుడు. తొలి సన్నివేశంతోనే 'కింగ్డమ్' ప్రపంచంలో లీనమయ్యేలా చేశారు. ఆ తర్వాత కానిస్టేబుల్‌గా సూరి జీవితం, అన్న జాడ కోసం అతను చేసే ప్రయత్నాలు, ఆ తర్వాత మిషన్ బాధ్యతల్ని భుజాన వేసుకునే సన్నివేశాలతో సినిమా వేగంగానే పరుగులు పెడుతుంది. కథ శ్రీలంకకి మారాక జాఫ్నా జైలు నేపథ్యంతో పాటు, సూరి, శివ... తాము అన్నదమ్ములమనే విషయం ఇద్దరికీ ఎప్పుడు తెలుస్తుందనే అంశాలు ప్రేక్షకుల్లో ఆత్రుతని, ఆసక్తిని రేకెత్తిస్తాయి. అడుగడుగునా నాటకీయతతో సన్నివేశాల్ని మలిచినా, కథకు ప్రధానంగా అవసరమైన భావోద్వేగాల్ని ఆవిష్కరించలేకపోయారు. కథ నుంచి పక్కకు వెళ్లకుండా సన్నివేశాల్ని తీర్చిదిద్దడం సినిమాకు కలిసొచ్చింది. పతాక సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. 'కింగ్డమ్' ప్రపంచాన్ని ఆవిష్కరించడంలో నటీనటులు, సాంకేతిక బృందం పడిన శ్రమతో తెరపై స్పష్టంగా కనిపిస్తుంది. విజయ్ దేవరకొండలో ఎంత మంచి నటు-డు ఉన్నాడో మరోసారి రుజువు చేసే చిత్రమిది. సూరి పాత్రలో ఒదిగిపోయాడు. తెరపైన ఎక్కడా విజయ్ కనిపించలేదు. ఆరంభ సన్నివేశాలతో కలుపుకొంటే, తెరపైన మూడు కోణాల్లో కనిపిస్తారు. ప్రతి కోణంపైనా తనదైన ముద్రవేశారు. ముఖ్యంగా స్పై పాత్ర కోసం ఆయన మారిపోయిన విధానం, శ్రీలంక నేపథ్యంలో సాగే ఆ సన్నివేశాలపై బలమైన పభావం చూపించారు. శివ పాత్రలో సత్యదేవ్ నటన మరో ప్రధాన ఆకర్షణ. ఈ ఇద్దరి తర్వాత సినిమాలో కనిపించే మరో కీలకమైన పాత్ర... మురుగన్. ఆ పాత్రలో మలయాళ నటుడు వెంకటేశ్ చాలా బాగా నటించారు. స్మగ్లింగ్ కార్టెల్‌ని నడిపే యువ నాయకుడిగా కనిపిస్తాడు. కథానాయిక భాగ్యశ్రీ బోర్సే పాత్రకి పెద్దగా ప్రాధాన్యం లేదు. సాంకేతికంగా.. సినిమా ఉన్నతంగా ఉంది. విజువల్స్ పరంగా ప్రతి ఫ్రేమ్ ఆకట్టుకుం టుంది. అనిరుధ్ నేపథ్య సంగీతం సినిమాకి ప్రధానబలం. మేకింగ్ విషయంలో దర్శకుడి ప్రతిభ అడుగడుగునా కనిపిస్తుంది. మొత్తంగా విజయ్ అభిమానులకు పండగలాంటి సినిమా అని చెప్పవచ్చు.






# విజయ్ సేతుపతిపై మహిళ ఫిర్యాదు

## నేనేంటో నా కుటుంబానికి తెలుసన్న సేతుపతి

ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి స్టార్‌గా ఎదిగారు నటుడు విజయ్ సేతుపతి. ఆయనపై ఓ మహిళ ఇటీవల సంచలన ఆరోపణలు చేసింది. కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఉందని ఆమె సోషల్‌మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. దీంతో ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. తాజాగా తనపై వచ్చిన ఆరోపణలపై విజయ్ సేతుపతి స్పందించారు. తన కుటుంబం ఎంతో బాధ పడిందన్నారు. ఆమెపై తన టీమ్ సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. నన్ను ఎన్నోఏళ్లుగా చూస్తున్నవారంతా ఆమె ఆరోపణలు చూసి నవ్వుకున్నారు. నేనేంటో నాకు తెలుసు. ఈ రకమైన తప్పుడు ఆరోపణలు నన్ను బాధించలేవు. కానీ, నా కుటుంబం, సన్నిహితులు ఎంతో కలత చెందారు. 'వీటిని పట్టించుకోకండి. ఆమె ఫేమస్ కావడం కోసం కావాలని ఇలా చేస్తోంది. కొన్ని నిమిషాలపాటు- హైలైట్ అవుతుంది. పాపం ఎంజాయ్ చేయనీయండి' అని వారితో చెప్పాను. మేము ఆమెపై సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశాం. ఏడు సంవత్సరాలుగా నేను ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. ఇప్పటివరకూ దేనికీ భయపడలేదు. ఇలాంటివి ఎప్పటికీ నన్ను బాధించవు అని విజయ్ సేతుపతి వివరించారు. కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఉందని.. దీనివల్ల తన స్నేహితురాలు ఎంతో ఇబ్బందిపడిందని రమ్య అనే ఓ మహిళ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. విజయ్ సేతుపతి కూడా ఆమెను ఇబ్బందిపెట్టారని తెలిపింది. తన స్నేహితురాలు మానసికంగా కుంగుబాటుకు గురైందని పోస్ట్‌లో రాసుకొచ్చింది. అయితే ఆమె తన పోస్ట్‌ను కొన్ని గంటల్లో డిలీట్ చేసింది. దీంతో విజయ్ అభిమానులు ఆమెపై విరుచుకుపడ్డారు. విమర్శలు నిజమైతే పోస్ట్ ఎందుకు డిలీట్ చేశారని ప్రశ్నించారు. దీంతో ఆ మహిళ మరో పోస్ట్ పెట్టి వివరణ ఇచ్చింది. కోపంలో ఇలా చేశానని.. అది వైరల్ అవుతుందని ఊహించలేదని తెలిపింది. తన స్నేహితురాలి గోప్యత కోసం పోస్ట్ డిలీట్ చేసినట్లు- చెప్పింది.





## పరమ్ సుందరికి పాజిటివ్ బజ్...

బాలీవుడ్ సినిమాలు మళ్లీ గాడిన పడుతున్నట్లు అనిపిస్తుంది. ఇటీవలే యంగ్ స్టార్స్ నటించిన 'సయ్యారా' సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ రొమాంటిక్ లవ్ స్టోరీ మూవీ ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూనే ఉంది. లాంగ్ రన్‌లో ఆ సినిమా ఏకంగా రూ.500 కోట్లను క్రాస్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. దాంతో ముందు ముందు బాలీవుడ్‌లో మరిన్ని రొమాంటిక్ లవ్ స్టోరీ సినిమాలు, రొమాంటిక్ కామెడీ డ్రామా సినిమాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని, అవి మంచి విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు కూడా ఉన్నాయనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. ఆ క్రమంలోనే రాబోతున్న మరో రొమాంటిక్ కామెడీ డ్రామా మూవీ 'పరమ్ సుందరి'. ఈ సినిమాకు తుషార్ జలోటా దర్శకత్వం వహించగా దినేష్ విజన్ నిర్మించారు. ఈ సినిమాను ఆగస్టు 29న భారీ ఎత్తున విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

బాలీవుడ్ యంగ్ స్టార్ సిద్దార్థ్ మల్హోత్రా హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించిన ఈ పరమ్ సుందరి సినిమా ఎక్కువ శాతం సౌత్ ఇండియాలో షూట్ చేశారు. అంతే కాకుండా కథ కూడా సౌత్ ఇండియాకు సంబంధించింది అనే వార్తలు వస్తున్నాయి. కనుక బాలీవుడ్‌లోనే కాకుండా ఈ సినిమాను సౌత్ భాషల్లోనూ విడుదల చేస్తే బాగుంటుంది అనే చర్చ నడుస్తోంది. ఇటీవల విడుదలైన పరదేశియా.. అనే పాటకు మంచి స్పందన వచ్చింది. చూడచక్కని విజువల్స్ తో పాటు హీరో సిద్దార్థ్ మల్హోత్రా, జాన్వీ కపూర్ లుక్ ఆకట్టుకున్నాయి. సినిమాపై ఇప్పటికే ఉన్న పాజిటివ్ బజ్‌ను ఈ పాట ఖచ్చితంగా పెంచింది అనడంలో సందేహం లేదు. ఈపాటలో సిద్దార్థ్ మల్హోత్ర లుక్ గురించి ప్రస్తుతం బాలీవుడ్ సర్కిల్స్‌లో ప్రముఖంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో సినిమా హైప్ పెరిగింది.

# వార్-2 నుంచి ఊపిరి ఊయలగా సాంగ్ విడుదల

బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, అలాగే మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ల కలయికలో.. దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన, భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రమే 'వార్ 2'. ఒక క్రేజీ మల్టీస్టారర్‌గా వస్తున్న ఈ మూవి కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి ఫైనల్ గా మ్యూజికల్ ట్రీ-ట్ వచ్చేసింది. వార్ 2 నుంచి 'ఊపిరి ఊయలగా' అనే లవ్ సాంగ్ విడుదలైంది. ప్రస్తుతం ఈ సాంగ్ అభిమానుల్లో, యూత్‌లో మంచి క్రేజ్ సంపాదిస్తోంది. హృతిక్ రోషన్ - కియారా అద్వానీ కెమిస్ట్రీక్రి ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌గా, ఎమోషన్‌తో నిండిన ఈ ప్రేమ గీతం ఓ ఊహించని టోన్‌ని పరిచయం చేస్తోంది. ఈ పాటకు తెలుగు లిరిక్స్‌ని రాసిన చంద్రబోస్ భావోద్వేగాన్ని అద్భుతంగా పలికించారు. శశ్వత్ సింగ్, నిఖితా గాంధీ వినిపించిన గాత్రం పాటకు మరింత ప్లస్ అయ్యింది. ఇక హృతిక్ ÷-టసైలిష్ లుక్, కియారా స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ వీడియో సాంగ్ విజువల్స్, ముఖ్యంగా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా అదిరిపోయింది. ఈ పాట విడుదలతో ÷ఔఆ 2 మూవీపై ఉన్న బజ్ మళ్లీ పీక్స్‌కి చేరింది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463